
తానా 2005

# యాతన

మంచికంటి



జానెడు పొడవు లంక పొగాకు చుట్ట ముట్టించి, చుట్ట చివర బొటనవేలు చూపుడు వేలుతో చుట్టను గట్టిగా వొత్తుతూ గుండ్రంగా తిప్పుతూ, నోట్లోకి పొగలాగుతూ, గాల్లోకి వొదులుతూ అపారమైన ఆనందాన్ని అనుభవిస్తూ ఉన్నాడు సుబ్బరామయ్య.

వంట గదిలోకి చుట్టపొగ వాసన రావడంతో అనుమానంగా హాల్లోకి వొచ్చింది శారద. పొగ ఘాటుకి ముక్కు మూసుకుంది. గుప్పు గుప్పుమని పొగ వొదులుతున్న సుబ్బరామయ్యను చూస్తూ ''ఇదే మన్నా ఇల్లా! వల్లకాడా! ఇంట్లోనే కూర్చుని రైలింజన్లాగా పొగ వొదులుతున్నావు'' బిగ్గరగా అరిసింది. ''అబ్బబ్బ పెద్దోళ్ళకే ఇంత ఘాటుగా ఉందే! ఇంక పిల్లలెట్ట తట్టుకుంటారు. అవతల పిల్లలు కూడా కనబడ్డం లేదా! ఛీ...ఛీ... ఇంత వయసొచ్చినా ఆలోచనే లేకుంటే ఎవురు చెబుతారు'' విసుక్కుంది శారద.

ఊహించని ఆ పరిణామానికి బిత్తర పోయాడు సుబ్బరామయ్య ఈటెల్లాంటి ఆమె మాటలు ములుకుల్లాగ తగిలి గిలగిల్లాడి పోయాడు.

ఊపిరి బిగబట్టుకొని ''సుట్ట తాక్కుండా ఉండలేను గదమ్మా. బైటేమో వాన బడుతుండే''! అంటూనే బలవంతాన కోరికను చంపుకుని, సోఫాలో నుండి పైకి లేసి బైటకొచ్చి, చుట్ట గోడమీద రుద్ది ఒకసారి దానివంక తేరిపార జూసి మనసు విలవిల్లాడుతుండగా పారెయ్యలేక పారెయ్యలేక బైటికి విసిరేసి తుపుక్కున ఊసేడు.

ఆయన్నే కోపంతో గమనిస్తున్న శారద ''ఇదుగో నీగ్గాందటయ్యా చెప్పేది! ఎక్కడంటే అక్కడ ఉమ్ములూస్తే ఇంట్లో మనుషులు తిరగాలా అక్కర్లేదా! ఛీ ఛీ మనిషికొక మాట గొడ్డు కొక దెబ్బ'' అంటూ వంట గదిలోకి పోయి గిన్నెల్ని డమ డమ లాడించసాగింది.

ఆ మాటకు బాణం దెబ్బ తగిలిన పావురంలా వొణికి పోయాడాయన. ఏం గాశార మొచ్చిందిరా నాయనా అడుగు తీసి అడుగెయ్యాలంటేనే ప్రాణం గుటగుట లాడి పోతంది. నిప్పుల గుండం మీద బతుకుతున్నట్టు ఉందే! ప్చ..రోజు రోజుకీ యాతన పెరుగుతుందే గాని తగ్గేటట్టుగా కనబళ్ళేదు అనుకుంటూ వానలోనే పై నుండి మెట్లు దిగసాగేడు.

''ఏందీ గోల ఎప్పుడూ ఎవురో ఒకర్ని సతాయిస్తూనే ఉంటావు''. అంటూ బాత్రూమ్ నుండి వొచ్చిన ప్రసాద్ సోఫమీద కూర్చున్న తండ్రి లేకపోవడంతో, ఏడీ ఈయన, ఈ వానలో ఎటు పోయాడు? అనుకొంటూ బయటికి వొచ్చి చూశాడు.

మెట్లు దిగి బజార్లోకి వెళుతూ కనిపించాడు సుబ్బరామయ్య ''నానా ఎక్కడికి ఈ వానలో? గొడుగు అన్నా తీసుకుపోకుండా'' అంటూ కేకవేశాడు ప్రసాద్.

''ఆ.... ఆ... నా మొకానికి గొడుగొక్కటే తక్కువ. ఈ వానలో తడిస్తే చావన్లే'' అంటూ మొహాన పడుతున్న వాన చినుకుల్ని తుడుచుకుంటూ బుజమ్మీదున్న పై కండువాని తలమీద వేసుకుని ముందుకే పోసాగాడు.

''ఛీ ఛీ ఏం మనిషో ప్రాణం తీస్తున్నాడు. ఏ మాటన్నా అలగడమే. వొచ్చి నాలుగు నెల్లయితే ఏమి? నాలుగు యుగాల్ని తలపిస్తున్నాడు ఈ వానలో గూడా పైకీ కిందకీ మెట్లమీద తిరుగుతుంటే, జారి ఏదన్నా అయితే మంచాన పండేసి ఎవుడు చూస్తాడు. తిట్టే నోరు తిరిగే కాలు ఊరకుండవు గదా!'' అని అరుస్తూ ఇంట్లోకి వెళ్లాడు

ప్రసాదు.

పోయినంత దూరం కొడుకు వేస్తున్న కేకలు వింటూ, ఎందుకొచ్చిన గాశారం ఎనికలు ఇరగ్గొట్టుకొని, రాత్రింబగళ్ళు చాకిరీ చేసి చేసీ అతాలు అనిగిపోయినియ్యి. ఉండదంతా ఇద్దరు కొడుకులకీ పంచిచ్చినందుకు ఆర్నెల్లు ఆర్నెల్లు చెరి సగం పంచుకోని తగిన శాస్తే జేసేరు.

ఆ గొగినీడు సుబ్బయ్య తెలివి గూడా లేకపోయినే నాకు. తానూ ఒక వాటా వేసుకున్నాడు. ఎంత దర్జాగా కాలుమీద కాలేసుకొని తింటున్నాడు. ఏం జేస్తాం నొసటన రాసుండాలి. చేసుకున్నోళ్ళకి చేసుకున్నంత మహదేవా అని ఊరికే అన్నారా అనుకుంటూ పార్కు వైపు నడక సాగించేడు.

చినుకులు పడుతూనే ఉన్నాయి. రోడ్డుమీద నీళ్ళు పారుతున్నాయి. ఆ నీళ్ళల్లోనే తపతప అడుగులు వేసుకుంటూ పార్కు మెట్లెక్కి చుట్టూ తేరిపార జూశాడు. గాంధీ బొమ్మ ఉన్న అరుగు మీద గొడుగేసుకుని మోహన్రావూ, డేవిడ్, సుందరయ్య కూర్చొని వున్నారు. అక్కడొకరు అక్కడొకరు మనుషులు అప్పుడే పార్కులోకి ప్రవేశిస్తున్నారు.

వాళ్ళని చూస్తానే ఒకలాంటి సంతోషం దుఃఖం కల గలిసిన ఇంకేదో ఆప్యాయత ఒక్క సారిగా గుండెల్నిండా పొంగింది. వరదన కొట్టుకు పోతున్న వాడికి ఆసరా దొరికినంత ఊరట కలిగింది. ''ఏ మొస్తాళ్ళే అంటుంటివే అడుగో చూడు నూరేళ్ళు. రాక ఈయనేడక పోతాడు'' అంటూ సుందరయ్య తొడమీద కొట్టి, ''రావయ్యారా నీ కోసమే చూస్తున్నాము, ఇంక మస్తాను గూడా వొస్తే అందరూ వొచ్చినట్టే'' అన్నాడు మోహన్రావు.

వాళ్ళను సమీపించిన సుబ్బరామయ్య ''మీరొస్తారో రారో అనుకున్నా'' అన్నాడు నీరసంగా.

''ఊడ గొట్టిన నాగేళ్ళం కాళ్ళకీ చేతులకీ అడ్డం బడకుండా ఎప్పుడెప్పుడు పోతామా అని ఎదురు చూస్తుంటారు. నీకు తెలవందేముంది. ఎవురి బాగొతమైనా అదేకదా! అందరి మీద ఆ పిలుపు కోసం ఎదురు చూస్తా ఉండాల్సిందే! అంటూ పక్కన చేత్తో తుడిచి, ''ఇట్రా ఇటొచ్చి కూర్చో'' అంటూ చోటు చూయించాడు సుందరయ్య.

సుబ్బరామయ్య కూర్చొని కూర్చోగానే ''ఏంది మెత్తంగా ఉండావు? మోకాళ్ళు నెప్పులేమన్నా సర్దుకున్నయ్యా. నేనిచ్చిన వొత్తుడు మందు పూశావా! లేదా! పరామర్శించాడు మోహన్రావు.

ఆ... ఆ... అని పొడిపొడిగా అన్నాడు సుబ్బరామయ్య.

''మీ పిల్లోడు ఎట్టుండాడు. జరమదీ తగ్గిందా!'' మోహన్రావు పరామర్శించినా మౌనంగా దిక్కులు చూస్తూ కూర్చున్నాడు సుబ్బరామయ్య.

''మిరియాల చారుతోటి కూడు బెట్టమంటే నవ్వుతుండారు మా వోళ్ళు''

''ఎప్పటి చాదస్తాలు. ఇప్పుడెవుడు పాటిస్తుండారు'' అంటూ ఎగతాళి చేశారు. లంకనాల తరువాత మిరియాల చారు తోటి తప్ప తినే వోళ్ళమా! అరుగుదల ఉండొద్దా!'' మోహన్రావు అనుభవాన్ని చెప్పాడు.

సుందరయ్య మోహన్రావు వైపు చెయ్యి జూపిస్తూ ''నీపిచ్చి గానీ ఇంకా యెనకటి లోకంలోనే ఉండావే. మన వైదగాలు ఇనే రోజులేనా ఇయ్యి! కాలం ఎంత మారిపోయింది. కాలాన్ని బట్టే అన్నీనూ!'' వేదాంత ధోరణితో అన్నాడు.

''ఆ! ఏం సుబ్బరామన్నా ఇంకేం సంగతులు. పెద్ద కొడుకోళ్ళు ఏదో పనిమీద వొస్తారంటివే వొచ్చారా!'' హుషారుగా పలకరించబోయిన సుందరయ్య, సుబ్బరామయ్య మొకం జూసి, ఆగిపోయి మిగిలిన వాళ్ళ ముఖాలు వైపు ప్రశ్నార్థకంగా చూశాడు.

సుబ్బరామయ్య తలపై కొండంత బరువు మోస్తున్నట్టుగా, అప్పుడే నీళ్ళు తాగొచ్చిన మేఘంలా గంభీరంగా శూన్యంలోకి జూస్తూ, బాధను దిగమింగుకోడానికి విశ్వ ప్రయత్నం జేస్తున్నాడు.

ఆయన మౌనాన్ని జూసి, అందరూ కొంతసేపు గంభీరంగా మారిపోయారు.

''ఏందన్నా ఏంది అట్టుండావు'' ముందుగా మోహన్రావు నెమ్మదిగా కదిపాడు.

అయినా సుబ్బరామయ్య మౌనం వీడలేదు. ''చెప్పన్నా ఏదన్నా బాధలుంటే పంచుకోడానికేగా ఈడకొచ్చేది మనం. ఎవురికేదొచ్చినా ఒకరికొకరం ఉండనే ఉండాం గదా!'' డేవిడ్ అభయమిచ్చినట్టుగా అన్నాడు.

''వాళ్ల ఊరడింపులకీ, ఆప్యాయతలకీ కరిగిపోయి, పై పంచెతో కళ్ళు తుడుచుకుంటూ ఏదో లోకంలో నుండి ఈ లోకంలోకి వొచ్చినట్టుగా ఒకే కుటుంబంగా ఉంటున్నాము. మిమ్మల్ని జూసే తలికి అయినవాళ్ళని జూసినట్టుగా అనిపించింది. కడుపులో బడబానలం ఉబికొచ్చింది'' అన్నాడు సుబ్బరామయ్య చిన్న పిల్లవాడిలాగా ఎక్కిళ్ళు పెడుతూ.

వాళ్ళ మాటలకు మేఘాలన్నీ ఒక్కసారిగా చల్లబడి వర్షించినట్టుగా, పెద్ద మర్రిచెట్టు భూకంపానికి కంపించినట్టుగా కదిలిపోయాడు. సన్నని మూలుగుతోటి కళ్ల వెంట జలజలా కన్నీళ్ళు రాలాయి.

సుందరయ్య, మోహన్రావూ, డేవిడ్ కంగారుపడి ఎవురన్నా చూస్తున్నారేమోనని చుట్టూ చూశారు.

అందరికీ అయోమయమై పోయింది. ''ఎంత భారం ఉన్నా పాపం ఎప్పుడూ ఇంత లావున బయటపళ్ళేదు. ఏదో ఒకటీ అరా సాదక బాదకాలు చెప్పుకునే వాడివి ఏమైందయ్యా! ఇయ్యాల బ్రహ్మాండం బద్దలై పోయినట్టు ఊగిపోతున్నావు. ఊరుకో ఊరుకో! అంటూ ఊరడించసాగేడు సుందరయ్య.

''ఇదుగో కాస్తె స్థిమితపడు. కష్టాలు మనుషులకి కాక మానులకు వస్తయ్యా'' మోహన్రావు అనునయించసాగేడు.

''వాళ్ల ఊరడింపులకీ, ఆప్యాయతలకీ కరిగిపోయి, పై పంచెతో కళ్ళుతుడుచుకుంటూ ఏదో లోకంలో నుండి ఈ లోకంలోకి వొచ్చినట్టుగా ఒకే కుటుం బంగా ఉంటున్నాము. మిమ్మల్ని జూసే తలికి అయినవాళ్ళని జూసినట్టుగా అనిపించింది. కడుపులో బడబానలం ఉబికొచ్చింది'' అన్నాడు సుబ్బరామయ్య చిన్న పిల్లవాడిలాగా ఎక్కిళ్ళు పెడుతూ.

''అదేనూ మేం గూడా ఒకటే కంగారు పడ్డాము. ఇంతిదిగా ఎప్పుడూ చూళ్ళేదుగా నిన్ను. ఇంతకీ అంతలావు ఉబిద్దరం ఏం జరిగింది'' మోహన్రావు అడిగేడు.

''ఏముందీ పుట్టిన బిడ్డలే మన అవసరం తీరిపోయినాక ఎప్పుడెప్పుడు పీడా వొదిలి పోతామా అని ఎదురు చూస్తున్నారు'' ఉపోద్ఘాతంగా అన్నాడు.

అందరూ ఆతృతగా అటువైపు చూస్తూ చెవులు రిక్కించి వినసాగేరు. ''ఇంటో ఆడది మొగ మడిసిని అందునా తండ్రిని పట్టుకోని ఎంత మాటంటే అంత మాట అంటుంటే ఏ మొగుడు బుద్ధి చెప్పక్కర్లేదా!''

''నేనేమన్నా నోరు తెరిస్తే, అదుగో! తినికూర్చోక నా పెళ్లాం మీదనే నేరాలు చెబుతుండావు అంటూ నా మీదనే విరుచుకు పడుతుండాడు!''

''సరే ఎట్నోలే ఒక మాటంటే వొళ్ళు తూట్లు పడుద్దా పొద్దున్న పోయి మొగుడూ పెళ్ళాలూ మాయిటేలకి వొస్తుండార్లే కాస్తె ఇసురుకున్నా కసురుకున్నా సర్దుకుపోదాంలే అనుకుంటుంటే పులిస్తరాకుని పారేసినట్టు తీసి పారేస్తుంటే! ఎల్లకాలం పడుండడం ఎవురి వొల్లవుద్ది. పేనుకి పెత్తన మిస్తే తెల్లార్లూ అంట బొడిసిందంట అట్టుంది. వాళ్ళ పని. సరే ఎట్నో పేణం బిగ బట్టుకోని కళ్ళు మూసుకుందామనుకుంటే, అబ్బే.... నిలబణ్ణిచ్చేటట్టే కనబడక పోతుంటే... అరే నుంచున్నా తప్పే, కూచ్చున్నా తప్పే, వొంగున్నా తప్పేనా! పరువు బొద్దిలే అని సర్దుకు పోతుంటే ఎంత కాలమిట్టా?'' అగ్ని పర్వతం బద్దలై లావా వెలిగక్కినట్టు కక్కేడు సుబ్బరామయ్య.

''తప్పదు రామన్నా అరిగిపోయిన పాలిగట్టెల్తో, చీలిపోయిన ఈతచాపల్తో చినిగిపోయిన పేడ తట్టల్తో ఎవురికి పని చెప్పు. వొదిలిచ్చుకోవాలనే చూస్తారు. ఇసిరెయ్యాలనే చూస్తారు''. మనసులో కదిలిన ఏదో అలజడిని కళ్ళల్లో అదిమి పెట్టుకుంటూ మోహన్రావు సర్దుకొని కూర్చున్నాడు.

''ఇదుగో మాకు లేవనుకుంటుండావా! ఎవుడికి తగ్గయ్యి వాళ్ళు కుండయ్యి అయితే ఏం జేస్తాం! పోయే వయసేగానీ, వొచ్చే వొయసు కాదుగదా'' సుందరయ్య సర్ది చెప్పడానికి ప్రయత్నించాడు.

''వెయ్యి జెప్పండి లక్ష జెప్పండి. ఇంకెక్కువ కాలం ఈడ ఉండలేననిపిస్తుంది. ఈ పాలిపోతే ఇంక ఏ మొస్తానో ఉండూళ్ళో చావు గూడా ఊరేగింపే!'' విచారంగా అన్నాడు సుబ్బరామయ్య.

''ఇదుగో ఆ మాటనబాక నిన్ను జూడకుండా ఎట్టుంటాం మేము. ఇంత తక్కువ కాలంలోనే అడివి ఉసిరికాయ సముద్రపు ఉప్పు లాగా కలగలిసి పోయాం. నువ్వు పోతే మేం గూడా మీ ఊరికి వస్తాం'' వాతావరణాన్ని తేలిక చేస్తూ చెప్పాడు సుందరయ్య.

''ఆ! రాండి రాండి. మా ఊరు జూద్దురు గానీ. ఊరు పేరెత్తే సరికి హుషారుగా ఆలోచనలు ఊరు మీదకి మళ్ళాయి. అక్కడ మాత్రం ఏముండయ్యి. పల్లెటూళ్ళు పల్లెటూళ్ళుగా ఉండయ్యా. ఇప్పుడు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు ఉండయ్యి'' మొకం అదొక రకంగా పెట్టేడు.

''ఇంతకు మునుపైతే పొద్దుగూకులూ పని చేసి ఇంటికి రావడం సలసల కాగే నీళ్లు బోసుకోని, ఉడుకుడుకు కూళ్ళు తిని పడుకుంటే ప్రాణం ఎటో పోయేది గదా! ఇప్పుడు ఎవుడో మంత్రమేసినట్టు పోయి ఆ డబ్బాల ముందు కూర్చుంటుండారు''

బాధగా చెప్పాడు సుబ్బరామయ్య.

"అంతలేక్కా అట్నే ఉంటందిలే. అసలు అయి జూస్తుంటేనే వొళ్ళు మండిపోతుంది. ఇంట్లో ఉండప్పుడు కాసేపు దాని వైపు చూస్తుంటేనే తల వాసిపోతది. డబ్బాలో రాళ్లేసినట్టు ఒకటే గోల.

ఇంటో వాళ్ళకేమో పొద్దుగూకులూ అది వాగుతానే ఉండాలి. పొద్దున్న నిదర మంచంతో పెడితే నిదరబోయే దాకా ఎవురో ఒకరు చూస్తూనే ఉంటారు. అన్ని పనులూ దాని ముందే. దీనెమ్మ కడుపుగాల! తల పోటెక్కి పోతుంది. కొంతకాలం అట్నే వదలకుండా చూస్తే పిచ్చెక్కడం ఖాయం" తల పట్టుకుంటూ చెప్పాడు మోహన్రావు.

"అబ్బబ్బో దాంటో బొమ్మల్ని జూస్తుంటే భూమ్మీద గుడ్డలకి కరువొచ్చినట్టు అనిపిస్తుంది. ఇంక సీరియల్స్‌లో ఆడోళ్ళయితే అందరూ విలన్లే ఎగబడి ఎగబడి తన్ను కుంటున్నారు. నేనైతే గమ్మున రేడియో ఎత్తుకోని దూరంగా బొంయి చెట్టుకింద కూర్చుంటా" చెప్పాడు సుందరయ్య.

"మా వోడైతే పిల్లల్ని బైటికి బోయి చదువుకోమంటాడు. వాళ్ళకేమో అమ్మ గారాబం. ఏం బోయింది టీవీ చూస్తా రాసుకుంటార్లే అంటుంది. వాళ్ళేమో టివీ చూస్తా కోళ్ళు గెలికినట్లు గెలుకుతారు. టీచర్లు అది చూసి వొళ్ళు వాయిగొడతారు. ఏం వానా కాలం చదువులో" విసుక్కున్నాడు మోహన్రావు.

ఇయ్యాల చదువులు చదువులుగా ఉండయ్యా. మా ఇంటి పక్కన ఒకమ్మాయి ప్రైవేటు చెప్తుంది. పసి పిల్లల్ని కొట్టుద్ది! అబ్బో! అయ్యి దెబ్బలా. పోలీసోళ్ళు కూడా కొట్టరు. తీరా కనుక్కుంటే ఆ పిల్ల పది ఫెయిలంట. ఏందమ్మయ్ అట్ట కొడతండావు అని అడిగితే ఏమైనా జెయ్యి వాళ్ళకి చదువు మాత్రం రావాలంటారంట పేరంట్స్" డేవిడ్ తను చూసిన విషయాన్నే చెప్పాడు.

"ఏం చదువులో పొద్దస్తమానం రోట్లో ఏసి రుబ్బినట్టే ఉంటది గానీ చదివినట్టే ఉండదు. రిక్షా తొక్కే వాడి కొడుకైనా ఇంగ్లీషు మీడియమే. ఆనాడు ఏం చదివి ఉద్యోగాలు చేశారు. అందరూ తెలుగు చదువుకున్నోళ్ళు కాదా" మోహన్రావు బాధగా చెప్పాడు.

"ఒకట్లెందిలే మోహన్రావ్. ఇవతల నూటికి తొంభై తొమ్మిది బళ్ళు అయ్యే అయితే ఆడగాక ఇంకెక్కడ చదివిస్తారు. గవర్మెంటే అట్టేడిసింది" ఆవేదన వ్యక్తం చేశాడు సుందరయ్య.

"ఏం జేస్తాం కాలం కొద్దీ నడవాల. ఏటికెవరు ఎదురీదుతారు? ఇయ్యాల్టి కాలానికి ఎవురి సైక్రం వాళ్ళు చూసుకుంటా ఉండారు. అది సరేగానీ శామేల్తో చర్చికి పోతుండారు గామాల రెండు వారాల్నుండి ఆడ సంగతులేంటియ్యి" అడిగేడు సుబ్బరామయ్య.

ఈయనేనా ఇందాక అంతలావున ఏడ్చింది. ఇంతలోకే ఎంత సంతోషంగా ఉండాడు అనుకుంటూ "అదా! ఎందుకు అడుగుతావులే రోట్లో తల బెట్టినట్టే. ఏదో నాలుగు మంచి వాక్యాలు చెబుతారని పోతే అబ్బో అయ్యి వాక్యాలు కాదు. అరుపులూ, కేకలు, తెలుగుని ఇంగ్లీషు యాసలో మాట్లాడి ఖూనీ చెయ్యడమేంది! వాక్యం చెప్పడమంటే నెమ్మదిగా నిమ్మళంగాచెప్పాలి గదా! అమ్మోరికి పూనకమొచ్చినట్లా అరిసేది" తన అనుభవాలు విసుక్కుంటూ చెప్పాడు మోహన్రావు.

ఆ రోజు కూడా రోజుట్లాగే పొద్దు బోయిందాకా గతాన్ని, వర్తమానాన్ని, భవిష్యత్తునూ గుర్తుకు తెచ్చుకుంటూ బేరీజు వేసుకుంటూ కబుర్లాడు కున్నారు.

"పొద్దుబోయింది ఇంక లేవండి రోజా ఇంటికాడ సుప్రభాతాలై పోయినియ్యి" అన్నాడు మోహన్రావు.

దాంతో అందరూ పైకి లేసి ఇళ్ళకు బయల్దేరారు.

"ఇదుగో సుబ్బరామయ్యా నువ్వేం బాధపడబాక. ఎట్నో కట్ట సర్దుకు పోవడం తప్ప మనమేం జెయ్యగలం ఈ వయసులో" అంటూ అందరూ ధైర్యం చెప్పారు.

"సరేలే.... కానియ్యండి. కాలం కలిసిరావాల గనే మనమేం జేస్తాం" అంటూ తలకాయ ఊపాడు సుందరయ్య.

***

ఎప్పుడో తప్ప పిల్లల్ని ఒక్క క్షణం కూడా ఇంటి దగ్గర వొదిలి పెట్టి ఉండని శారద ఆరోజు భర్తతో బజారుకు వెళ్తా పిల్లల్ని చూస్తూ ఉండమని సుబ్బరామయ్యకు చెప్పి వెళ్ళింది.

బజారంతా తిరిగి ఇంటికి కావాల్సిన సామాన్లన్నీ కొనుక్కుని, అలిసిపోయి తిరిగి ఇద్దరూ ఇంటికొచ్చారు.

**ఇల్లంతా కుక్కలు చింపిన విస్తరిలా గుంది. గొడ్లు తొక్కిన కల్లం లాగుంది. పెద్దోడు రక్తం చేత్తో భోరు మని ఏడుస్తున్నాడు. చిన్నోడు బెల్లం గడ్డ లాంటిదేదో చేత్తో పట్టుకుని నోటితో చీకుతుంటే నోట్లో నుండి జొల్లు కారుతూ ఉంది. బొమ్మలన్నీ నట్టింట్లో దొర్లుతున్నాయి. పుస్తకాలు ఒక పక్క, బ్యాగులొక పక్క, పెన్సిళ్ళూ పెన్నులొక పక్క చిందర వందరగా పడి ఉన్నాయి.**

సామాన్లు తీసుకొని మెట్లెక్కుతుంటే పిల్లల ఏడుపు వినిపించింది. ఏమిటా అనుకుంటూ పైకొచ్చి వాకిట్లో అడుగు బెట్టిన శారద ఇంట్లో దృశ్యాన్ని చూసి అవాక్కయి పోయింది.

ఆమె కళ్ళల్లో రక్తనాళాలు అప్పటి కప్పుడే ఎరుపు జీరలు సంతరించుకున్నాయి. పిడికిళ్ళు బిగుసుకున్నాయి. నరాలు బిరుసెక్కాయి.

ఇల్లంతా కుక్కలు చింపిన విస్తరిలాగుంది. గొడ్లు తొక్కిన కల్లం లాగుంది. పెద్దోడు రక్తం చేత్తో భోరుమని ఏడుస్తున్నాడు. చిన్నోడు బెల్లం గడ్డ లాంటిదేదో చేత్తో పట్టుకుని నోటితో చీకుతుంటే నోట్లో నుండి జొల్లు కారుతూ ఉంది. బొమ్మలన్నీ నట్టింట్లో దొర్లుతున్నాయి. పుస్తకాలు ఒక పక్క, బ్యాగులొక పక్క, పెన్సిళ్ళూ పెన్నులొక పక్క చిందర వందరగా పడి ఉన్నాయి.

రక్తం చేత్తో ఏడుస్తున్న పెద్దోడు అమ్మని చూట్టంతోటే ఇంకా పెద్దగా బోరెట్టసాగేడు.

శారదకి అరికాలి మంట నెత్తికెక్కింది. చేతిలో సామాన్లు అక్కడే విసిరి సోఫాలో చతికిలబడింది. ప్రసాద్ తన చేతిలోని వస్తువుల్ని ఇంట్లో పెట్టొచ్చి, వాకిట్లో శారద వొదిలేసిన వస్తువుల్ని తీసుకుంటున్నాడు.

పెద్ద కొడుకుని దగ్గరగా తీసుకుని, చెయ్యి జూస్తా "ఏందిరా ఇది? ఏమైంది? ఇల్లు ఇల్లుగా ఉందంట్రా! ఎటు పోయార్రా ముసిలోడు" అంటుండగా మాటల్లోనే ప్రత్యక్ష మయ్యాడు సుబ్బరామయ్య.

ఆయన వైపు గుడ్లురిమి చూస్తూ, నట్టింట్లో ఉన్న వస్తువుల వైపూ, పిల్లల వైపూ మార్చి మార్చి చూసి "ఏందయ్యా ఇది? పెద్దోడివే! ఏదన్నా మాటంటే తల కాయ ఎక్కడ బెట్టుకుంటావు. రెండు గంటలేగా ఇంట్లోలేంది మేము! ఎప్పుడన్నా అట్ట బజారుకి పోయినప్పుడేగా నీకు జెప్పేది.

మనిషొకడివి ఉండావనే గదా నీకు చెప్పి పోయింది. ఆకులెక్కకేనా మనుషులుండేది. ముప్పొద్దులూ తినంగానే సరా బుర్ర పని చెయ్యొద్దా! ఇంకా కొడుక్కి నేరాలు చెబుతుంటివే నువ్వు చేసే పనులు ఎట్టుండయ్యి?" ఆపకుండా దండకం చదువుతానే ఉంది శారద.

"శారదా ఏందా మాటలు. ఇంకాపవే" అన్నాడు ప్రసాదు నెమ్మదిగా. "ఇదుగో మీరు మజ్జెలో దూరారంటే ఊరుకోను లేకపోతే ఏందిదీ ఎవుడు తెమ్మంటే ఈ చెరుకులూ అవీ. వాడి మూతి చూడండి. వీడి చెయ్యి చూడండి. ఏందా చీకడం. ఇంకా అడివి మనుషుల్లా ఉంటే ఎట్ట" అంటూ హుంకరించింది. .

"ఇదుగో శారదా ముందు వాడి చెయ్యి కడిగి ఏదన్నా మందెయ్యకుండా అట్ట కూచ్చోని మాట్టాడతా వెందుకు?" ప్రసాద్ విసుక్కున్నాడు.

"నన్నంటావేంది? ఇంట్లోనూ, ఆఫీసులోనూ చెయ్యలేక నవనాడులూ కుంగిపోతున్నయ్యి. కూర్చోని సలహాలు జెప్పకపోతే మందెయ్యొచ్చుగా నువ్వు. అసలు మిమ్మల్నని ప్రయోజన మేముందిలే వీళ్ళననాల" ఒక్కసారిగా కోపంతో ఇద్దరు పిల్లల్నీ దమదమా బాదుతూ "ఫ్రిజ్ నిండా కేకులూ, బ్రెడ్లూ, బర్గర్లూ, ఐస్‌క్రీములుంటే మీకీ ముష్టి తిండేందిరా" అంటూ అక్కడున్న వాటిని తీసి దొడ్లోకి విసిరేసింది.

ఇల్లు ఇద్దరు పిల్లల ఏడుపులతో దద్దరిల్లిపోయింది.

"వొయిసుండగానే సరికాదు. ఇన్నేళ్ళు వొచ్చినియ్యి ఎందుకు యాడవడానికా, కడుపుకి తింటేనే సరిపోయిందా! బుద్ధిసూక్ష్మం ఉండాలి. యెదవసంత యెదవసంతని" ఏడుపు మొకంతో బెడ్ రూమ్‌లోకి వెళ్ళి ధడేలు మని తలుపేసుకుంది.

"ఏంది నానా ఇది ఇద్దరి మజ్జన నేను చస్తున్నాను" అన్నాడు ప్రసాదు అక్కడే స్థాణువులా నిలబడి పోయిన సుబ్బరామయ్యను మందలింపుగా.

"ఏందిరా నువ్వు కూడా అట్టనే"......మూగబోయిన గొంతు నుండి మాట పెగిలి బైటికి రాలేదు. గొంతుకేదో పెద్దరాయి అడ్డుపడ్డట్టు అనిపించింది.

ఆ క్షణం అక్కడెందుకుందో సుబ్బరామయ్యకు అర్థం కాలేదు. కొద్ది సేపు మెదడు మొద్దుబారి పోయింది. ఇంకొక్కక్షణం కూడా అక్కడ ఉండ బుద్ధి కాలేదు. గిరుక్కున వెను దిరిగాడు. టక టకా మెట్లు దిగి కిందకు వొచ్చాడు. ఆ సందులో వ్యాపించి ఉన్న చీకటిని చీల్చుకుంటూ శరవేగంతో వీధి మొగదల దాకా వొచ్చాడు. కోర్టు సెంటర్ దాకా ఒక్క ఊపుతో వెళ్లాడు. వాహనాలన్నీ ఎక్కుపెట్టిన బాణాల్లాగా ఇళ్ళ వైపు దూసుకుపోతున్నాయి. బజార్లన్నీ ఖాళీ చేసి హడావిడిగా జనాలు అందరూ ఇళ్ళకు తిరుగు

ప్రయాణమయ్యారు.

కోర్టు దగ్గర మర్రి చెట్టుకింద బండ మీద కొద్దిసేపు కూర్చున్నాడు. ఏమిటి జెయ్యాలి. మెదడు లోపలా బయటా పెద్ద ప్రశ్న వేధించసాగింది. ప్రపంచమంతా శూన్యంలా కనిపించసాగింది.

"ముందు జూస్తే నుయ్యి వెనుక జూస్తే గొయ్యి ఎటు బోవాల? ఏం జెయ్యాలి? మరీ ఇంత ఉక్కిక్షప్పు బతుకైపోయిందే! ఒకూరి మునసబు ఇంకోవూరికి ఎట్టోడనేది ఇందుకే! పేరుకి ఊరి పెద్ద మడిసిని. ఇప్పుడేమో వాళ్ళ తోటీ వీళ్ళ తోటీ నానా మాటలూ అనిపిచ్చుకుంటుంటిని. ఈ వొయిసులో ఇంత అధ్వాన్నపు బతుకు బతుకు తానని కల్లో గూడా ఊహించ లేదు" అనుకుంటూ లేసి మళ్ళీ రోడ్డు మీద నడవసాగేడు.

ఒక నిర్ణయానికి వొచ్చిన వాళ్ళాగా నేరుగా బస్ డిపోకి వెళ్ళాడు. అక్కడ బస్సుల్ని చూశాడు. ఎందుకో వొచ్చినంత ఊపుగా బస్సెక్క లేకపోయాడు. కాసేపు చెక్క బల్ల మీద కూర్చున్నాడు.

మనసు పరిపరి విధాలుగా పోసాగింది. అక్కడికి పోతే మాత్రం పీక్కదినేముంది? సంవత్సరాన్ని రెండు భాగాలుగా పంచుకున్నప్పుడే బతుకుతెల్లారి పోయింది అనుకుంటూ బస్సుల్ని చూస్తూ గతాన్ని నెమరేసుకుంటూ ఎంత సేపు కూర్చున్నాడో కూడా తెలియలేదు. గత జ్ఞాపకాల్నుండి ఈ లోకంలోకి రావడానికి చాలాసేపు పట్టింది.

ఈ వొయిసులో ఇట్ట జరగాలని రాసి పెట్టుంది. జరుగుతుంది. అదృష్టవంతుణ్ణి చెరిపే వారూ లేరు. దురదృష్టవంతుణ్ణి బాగు చేసే వారూ లేరు. అనుకుంటూ మనస్సు మార్చుకుని నెమ్మదిగా లేసి అడుగులో అడుగేసుకుంటూ ఇంటికొచ్చి మేడ మెట్టెక్కి మెల్లగా తలుపు తీసుకుని వరండాలో కొచ్చి కూర్చున్నాడు.

అలికిడి విని బయటకు వచ్చి, కూర్చుని ఉన్న సుబ్బరామయ్యను చూడడంతోనే శారద నిప్పులు తొక్కిన కోతే అయ్యింది.

"అంత విసురుగా యాడకెళ్ళాలనో ఎల్లేరుగా! మీ కోసం ఎవురూ ఎదురు జూడరు. ఇంటి గల్లోళ్ళు తలుపులు వెయ్యడానికి ఇప్పుడు దాకా నీ కోసం కూర్చున్నారు. ఇంత రోషాలుంటే ఈడ ఉండడం కష్టమే! అంతగా ఉండడం ఇష్టం లేకుంటే నెలనెలా మా వాటా ఎంతయితే అంతిస్తాము. మీకు ఇష్టముండ చోటే ఉండొచ్చు.

ఇట్టా యాళాపాళా లేకుండా బలాదూర్ తిరిగొస్తే నీ కోసం ఎవురు కాపలా కూర్చుంటారు. చీకటితో లేస్తేనే మళ్ళీ మేం ఆఫీసుకి పోయేది. ఎప్పుడో నీ ఇష్ట మొచ్చినప్పుడు తిను" అంటూ అన్నము, కూరా, మజ్జిగ, నీళ్ళూ, ప్లేటూ, గ్లాసూ, అన్నీ బయట పంచలో పెట్టి తలుపు మూసేసుకుంది.

తలుపు వైపు చూస్తూ మరీ ఇంత చులకనై పోయానేంది! ఇంత తిండి కోసం కుక్కలాగా పడిగాపులు గాస్తుంది నేనేనా! ఈడ ఈ బతుకు బతికే కంటే ఉండూళ్ళోనే అడుక్కు తింటం మేలు గదా! అనుకుంటూ అక్కడ పెట్టిన అన్నం వైపు చూశాడు. పురుగుల్ని చూసినట్టే అనిపించింది. తల తిప్పుకోని మంచమ్మీద దుప్పటి పరుచుకోని పడుకుని ముసుగుతన్నేడు.

మసక చీకటిలో నిదర కళ్ళతో తలుపు తోసుకొని బైటకిరాబోయింది శారద. అక్కడ పెట్టిన గ్లాసు కాలుకి తగిలి గల్లుమని శబ్దం చేసింది. తలవొంచి కింద చూసింది. రాత్రి పెట్టిన అన్నం కదిలించలేదు. అటు వైపు చూస్తే దుప్పట్లు మడత పెట్టి నవారు మంచం లేవదీసి పెట్టుంది.

ఆమె కెందుకో అనుమాన మేసింది. హడావిడిగా ఇంట్లోకి పోయి ప్రసాదుని లేపింది.

ప్రసాదు కంగారుగా బయటకు వొచ్చాడు. "ఇంత పొద్దున్నే ఎక్కడికీ పోడే. నీనోటి దెబ్బకి భయపడి ఎటుపోయాడో! పెద్దాయనని గూడా చూడకుండా అట్టా నోరు పారేసుకుంటావు. బాగా బతికినోడైపోయె. కాస్తె ఆ నోటి దురుసు తగ్గించుకో. మరీ ఈ మజ్జ ఆయన మీద బడి ఎట్ట మాట్లాడుతున్నావో" అనడంతో ప్రసాదుని నిరసనగా ఉరిమి ఉరిమి చూసి "ముందాయన ఎక్కడి కెళ్ళాడో చూడండి. ఏదన్నా జరగరానిది జరిగితే నన్నాడిపోసుకుంటారు". అంటూ లోపలికి వెళ్ళింది.

"యాడకి బోయుంటా డబ్బా. ఇంట్లో లెట్రినున్నా బైటికే పోతానని మెట్లయినా కష్టపడి ఎక్కి ఆ కొండమీదకే పోతాడుగా. అయినా ఇంత చీకటితో పోడే!" అనుకుంటూ మళ్ళీ వరండాలో కొచ్చి


**మసక చీకటిలో నిదర కళ్ళతో తలుపు తోసుకొని బైట కిరాబోయింది శారద. అక్కడ పెట్టిన గ్లాసు కాలుకి తగిలి గల్లు మని శబ్దం చేసింది. తలవొంచి కింద చూసింది. రాత్రి పెట్టిన అన్నం కదిలించలేదు. అటు వెపు చూస్తే దుప్పట్లు మడత పెట్టి నవారు మంచం లేవదీసి పెట్టుంది. ఆమె కెందుకో అనుమాన మేసింది. హడావిడిగా ఇంట్లోకి పోయి ప్రసాదుని లేపింది.**


చూశాడు. ఆయన బట్టల సంచీ అక్కడ లేదు. దాంతో ఏదో అర్థమైనట్టు, "తల్లీ నీ దెబ్బ మామూలు దెబ్బా! నీ నోటికి భయపడి ముసలాయన తోక బీకేడు" అనడంతో శారదకి అర్థమై పోయింది. "మొత్తానికి మీ ఊరు చేరేడన్న మాట" అంటూ ఊపిరి పీల్చుంది.

***

బస్సు దిగి పూల మీద అడుగు పెట్టడంతో వొంట్లో ఒక విధమైన పులకరింత కలిగింది. పోగొట్టుకున్న ఆస్తేదో అక్కున చేర్చుకున్నట్టు అనిపించింది.

అంతలోనే మళ్ళీ ఒక విధమైన నిర్లిప్తతా ఆవహించింది. ఎందుకు పోయాను? ఎందుకు వొస్తున్నాను? అప్పుడెలా ఉండే వాణ్ణి అడుగు తీసి అడుగేస్తూ గతంలో కూరుకుపోయాడు.

ఎప్పుడూ ఎవురో ఒకరు ఇంటి చుట్టూ చిన్నాచితకా తగాదాలకీ, తీర్పులకీ, మంచీ సెబ్బర్ల కోసమూ, మంచి రోజులు చూడ్డానికీ, సగినేలు అడగడానికీ, పొలంలో ఎప్పుడే పంటెయ్యాలో, ఏ మందులు ఎప్పుడు కొట్టాలో అన్నిటికీ సలహా సంప్రదింపుల కోసం వొచ్చేవాళ్ళు.

అట్టాంటిది ఇయ్యాల మరీ ఎంత అధ్వాన్నపు బతుకై పోయింది. సగినేలు చెప్పే బల్లి కుడితిలో పడ్డట్టయింది.

ఆస్తుల్తో పాటు నన్ను గూడా పంచుకున్నప్పుడే సగం చచ్చిపోయాను. ఊరు ఉరంతా ముక్కు మీద యేలేసుకున్నారు. నన్ను గూడా బాగాలేసుకుంటే! అయినా వాళ్ళనెక్కడ ఆడిపోసుకుంటారోనని నేనే సర్దుకుందామనుకున్నాను. అయినా వాటాల దగ్గర సిగపట్లు పట్టినంత పని చేస్తిరి.

ఏరు బడ్డ ఆర్నెల్లకి వొంతయికోవడం తోటే చిన్న కోడలు అక్కణ్ణుంచి ఎప్పుడెప్పుడు పోతానా అని పడ్డ ఆరాటం చూస్తే.... అవురా కాస్తలోనే మణుసులు ఎంత ఇదైపోతారు అనుకుంటే! రక్తం పంచుక పుట్టిన కొడుగ్గూడా కక్క లేకా మింగలేకా అన్న కాడికి ఎప్పుడు ప్రయాణం? అని గుటకలు మింగుతూ అడిగినే!

అయినా తప్పు వాళ్ళదే కాదులే....నాది కూడా ఉంది. వీళ్ళు ఇంతిదిగా ఈసడించుకోడానికి కారణం గూడా లేక పోలేదులే! నేనేమో ప్రతి వాణ్ణీ చూసి అయ్యో పాపం అని ఉన్న దాంట్లోనే సాయం జేద్దామనేవాణ్ణి. అడిగి నోళ్ళకి లేదనకుండా ఉన్నదంతా ఊడిసి పెట్టేనని అందరికీ గుర్రే. అయితే మాత్రం ఏం జెయ్యాల తోటోళ్ళవురన్నా బాదపడుతుంటే ఒక చెయ్యందియ్యకుండా ప్రాణం ఎట్ట నిలబడుద్ది అంటే, ఆ వాళ్ళవురన్నా వొచ్చి మనకేనా దైనా ఎంగిలి చేత్తో చెయ్యన్నా యిదిలిచ్చారా అంటారు. అందర్లాగా మనం గూడా బొసేపట్లు ఏసుకోని కూచ్చుంటా మురా అంటే నన్నో చేత గాని వాళ్ళాగా చూస్తారు.

ఏం జేస్తాం ఈ బతుకు కంటే చెవుల్లో కాస్తె ఇంద్రిన్ పోసుకోని చద్దామని పిచ్చుద్ది. ఇంత బతుకు బతికి ఇట్టా చస్తే చూడు, కొడుకులు వేరు బడ్డారని కదా ముసిలోడు చూసి ఓర్చుకోలేక పోయాడని అనుకుంటారు. పైగా బతికినంత కాలం ఉసురు తగిలిపిల్ల లేమైపోతారోనని ఆగిపోయాను గానీ లేకుంటేనా!..

ఆడకి పోతే అట్టయ్యింది. ఇప్పుడు ఈడ కొస్తే ఈడేమి రాద్ధాంతం చేస్తారో ఏమో ఏదో రకంగా ఉంటూళ్ళోనే తిన్నా తినకపోయినా కాలం ఎల్లబుచ్చాల్సిందేనని గట్టిగా అనుకున్న తరవాతే గదా బయల్దేరింది. ఏదైనా కానియ్ అని తెగబడి నడుస్తా ఉంటే ఎదురొచ్చినోళ్ళు ఇదేనా రావడం! బాగున్నావా! అప్పుడే ఆర్నెల్లయిందా? ఇంకా టైముండట్టుందే అంటుంటే పాతాళానికి పాతి పెట్టినట్టని పిస్తున్నా ఆ.... ఊ....అంటూ సమాధానం చెప్తూనే ముందుకి సాగేడు.

ఆ ముసిల్దేం పుణ్యం జేసుకుందో, ముందుగానే తెల్లిర్చుకోని పోయింది. అదే ఉంటే నా కిన్ని తిప్పలుండేయా! బతికుండప్పుడు నా మీద ఈగ వాలనిచ్చేదా!.... నే నిన్ని తిప్పలు పడుతుంటే సయించేదా! అందరి మీదా విరుచుకోని పడకపోయిందా! ఈ వొయిసులో మణుసులో మాట చెప్పుకుంటానికి అసితోడే లేకుండా పోయింది గదా!.

ఏదేమైనా ఏదొక మార్గం చూసుకోకుండా ఈళ్ళ మీద ఆధారపడి బతకడం కష్టం అని గట్టిగా నిర్ణయించుకొని చివరి మలుపు తిరిగాడు. ఇంటిని చూడగానే తప్పిపోయిన లేగ దూడ చాలా రోజులకి తల్లి దగ్గరికి చేరినంత ఆనంద మేసింది. అంతలోనే ముఖంలో విషాదమూ గోచరించింది. ఆ ఆనంద విషాదాల మధ్య బజార్లో నుండి ఎత్తుగా ఉన్న నాలుగు మెట్లెక్కి ఇంటి ఆవరణలోకి ప్రవేశించాడు.

వొంగోని గొడ్లు దగ్గర పేడ తీస్తున్న కోటయ్య పైకి లేసి అనుకోకుండా ఊడిపడ్డ తండ్రిని తేరిపార జూశాడు. ఇంట్లో నుండి అప్పుడే బయట కొస్తున్న ఆదెమ్మ గుచ్చి గుచ్చి చూసిన చూపుల్లో ఎన్నో అర్థాలు గోచరించాయి సుబ్బరామయ్యకు.

మౌనంగా ఇంట్లోకి వెళ్ళి బట్టల సంచీని ఇంట్లో పెట్టొచ్చి, మంచం వాల్చుకోని తలకింద చెయ్యి పెట్టు కొని కళ్ళు మూసుకొని పడుకున్నాడు.

కోటయ్య, ఆదెమ్మ చూపులు కలుసుకున్నాయి. కళ్ళతోనే ఆదెమ్మ చేసిన సైగ అందుకున్న కోటయ్య ఏమోనన్నట్టుగా చెయ్యి తిరగేశాడు.

''అదెమ్మొదినా ఇయ్యాల మాకు బదులొస్తా వంటే'' అంటూ వొచ్చింది చామలోళ్ళ వెంకాయమ్మ.

''యాడొదినా... మాకే కాక పోయినే! ఆడ పండిందీ లేదు సచ్చిందీ లేదూ! ఆ నువ్వు కొయ్యలేక అతాలు అనిగపోతుండయ్యి'' ఆదెమ్మ బాధగా చెప్పింది.

''మూడేళ్ళు తరవాత మంచి వాన గొట్టిందని అందరిమీ యాలామేరిగా యేస్తిమి. తీరా పెరిగినాక. మళ్లీ వానేలేకపోయెనే! ఎవురిమేం జేస్తాం. నువ్వుకి నూరు శాపాలని ఉండనే ఉందిగా. పండినా పండక పోయినా చేలో ఫైరుకొయ్యకుండా వొదిలి పెట్టలే ముగా! ఆ నాగమ్మన్నా ఒచ్చిద్దేమో అడిగొస్తా అంద రికీ ఒకటే సార్లైపోయె'' అంటూ వెంకాయమ్మ వెళ్ళి పోయింది

''అమ్మా అమ్మా గ్యాసు అయిపోయిందంటివే! గ్యాసు బండొచ్చింది. అందరూ తీసుకుంటన్నారు'' బడికి పోయేవాడల్లా ఆత్రుతగా ఇంటికొచ్చి చెప్పేడు నవీన్.

''గ్యాసూ లేదు గీసూలేదు నువ్వుపోరా. తీసి పక్కన పార్నూకేను. వొందలొందలు యాడ తెచ్చేది. చిల్లమండలే పెడతున్నాలే. అసలే అరవయ్యారు అతుకుల్లో ఊరేగుతుండాము'' అనడంతో వాడి ఆనందం ఎగిరి పోవడమే గాకుండా, కొంత అవమా నంగా కూడా భావించి మొకం వేలాడేసుకోని పరిగె త్తుకుంటూ వెళ్ళాడు.

గొడ్లకాడ శుభ్రం చేసి నీళ్ళు కావిడి తీసుకొని మంచినీళ్ళకి పెద్ద బాయికి బయల్దేరాడు కోటయ్య. అప్పుడే బాయి నుంచి వొస్తున్న మాలకొండయ్యను కేకేసి వొరసలో ఎప్పుడు పెట్టేవు'' అని అడిగాడు.

''రాత్రి కూళ్లు తిన్నాక పెట్టా. ఇప్పటి కొచ్చింది వరస. నువ్విప్పుడు బెడితే మళ్ళీ రాత్రికే'' అనడంతో ''పెద్దబాయి కూడా ఎండిపోయినంత గాశార మొచ్చింది. ఇంతకంటే అరిష్టమేముంటుంది'' అను కుంటూ బాయి కెళ్ళి బుంగలు వరుసలో పెట్టి ఇంటికి తిరిగొచ్చాడు కోటయ్య.

''అన్నా కాస్తె బండియ్యే మొద్దులు సింగారాయ కొండ తోలుకోని పోవాల'' అంటూ వొచ్చాడు సింగయ్య.


''ఇప్పుడెందుకురా మొద్దులు సింగరాయకొండ కి?'' అడిగాడు కోటయ్య.

''ఏందన్నా సీనయ్య మెత్తబడి పోయిన తరువాత ఊళ్ళో కొలిమి పెట్టేవాళ్ళు ఎవురుండారు. నాగేళ్ల చెక్కేవాళ్ళే లేకపోతిరే. చిన్నా చితకాపని గూడా సింగ రాయకొండ మిల్లుకే ఏసుకోని పోవాల్నొస్తుంటే తల బొప్పి కడుతుంది. ఈ దున్నపోతులు అమ్మకనూకి అందర్లాగే ఆ ట్రాక్టర్ తోటే దున్నిచ్చుకుంటే పోయేట ట్టుంది'' తను పడుతున్న బాధలు చెప్పాడు సింగయ్య.

''నేం గూడా అదే అనుకుంటున్నా. యెద్దులు బాగ మెతకిచ్చి పోయినియ్యి యెగసాయం రోజు రోజుకీ ముగసకొస్తుంది. యాటికి మేత గూడా యెతు క్కోవాల్సి వస్తుంది సరేలే ఇప్పుడు మొద్దుల కోతకే తడా పోతుంది. మాది కూడా ఒక మొద్దుంది గనే కాస్తె అది గూడా చెక్కలు కోయించుకోనిరా బంది పరం కాస్తె మెతకిచ్చింది. జాగర్త. ఆ కొష్టం లోపలికి నెట్టుంది కట్టుకోనిపో'' అనడంతో సరేనంటూ వెళ్ళ పోయాడు సింగయ్య.

''ఏం కోటమామా సవరం జేయిచ్చుకుంటావా''! అంటూ బజార్లో పోతూ అడిగేడు మంగలి కిష్టయ్య. ''ఆ.... ఆ... ఇప్పుడే బాగా తీరిగ్గా ఉండాము సవ రాలు చేయిచ్చుకోడానికి'' అన్నాడు కిష్టయ్య వైపు చూస్తూ కోటయ్య.

''నా చేత యాడ జేయిచ్చుకుంటార్లే. అందరూ సింగరాయకొండ మరిగేర్లే. ఆడ అద్దాల ముందు గూచ్చోని గొరిగిచ్చు కుంటుంటే బాగ సమ్మగా




ఉంటుంది గదా!'' ఆక్రోశం వెళ్ళ గక్కుతూ ముందుకు సాగిపోయాడు కిష్టయ్య.

''వారె పోరా కోనంగి'' అంటూ వేపపుల్ల నోట్లు బెట్టుకుని కసబిసా నమిలి అటూ ఇటూ గబగబా రుద్దుతూ ''ఏమే తెమిలిందా పని. ఎంతెండ బడిందో చూడు ఇప్పటికి సద్దికూడు పెట్టకపోతివి'' అంటూ వొచ్చి చెంబుతో నీళ్ళు దీసుకుని మొహం కడుక్కుని ఇంట్లోకి పోయాడు.

''ఏందే ఆయన లేవడంట్నా'' అన్నం దగ్గర కూర్చుంటా అడిగాడు కోటయ్య.

తాను కూడా పళ్ళెంలో అన్నం బెట్టుకొని నుంచోనే హడావుడిగా తింటూ ''ఎరగం యాణ్ణోచావండి ఉన్న చావులు గాక ఇప్పుడు మళ్ళీ ఇదొక కొత్త చావొ చ్చింది!. నీలిగేవాణ్ణి నేనేడ సాగదీసేది. నావల్ల కాదు అబ్బులు కొడుకులు మీరే చూసుకోండి'' విసుక్కుంది. బయట మంచం వైపు చూస్తూ.

''పిల్లలు బడికి పోయేరా'' అడిగేడు కోటయ్య.

''ఆ పోయేర్లే బడికి. నెలనెలా బడి మొకాన పొయ్యలేక అతాలు అనిగి పోతండయ్యి. ఒక పక్క ఆటో, ఇంకో పక్క ఫీజులు.

అన్నట్టు మొన్న ఆటో బోయి నుంచున్న లారీని గుద్దిందంట ఎవురికీ దెబ్బలు తగలక పోబట్టి సరిపో యింది గానీ లేకుంటే...! రోజు యాడో ఒక చోట ఆటోలు తిరగబడి పేణాలే పోతుండయ్యంట. ఇంక అడమానిపిచ్చేసి ఊళ్ళోయేద్దామయ్యా'' భయాన్ని వ్యక్తం చేసింది ఆదెమ్మ. ''అందరూ ఆడ చదువు తుంటే మనం మానిపిస్తె ఎట్టే! చూద్దాం కానియ్యి ఏటెల్ల కాలం ఇట్టనే ఉంటదా! మన జగం ఇట్ట తెల్లా రిపోతుంది వాళ్ళన్నా నాలుగచ్చరాలు నేరుచ కుంటే''... ఆశల పల్లకీలోకి తొంగిచూశాడు కోటయ్య.

అన్నం తిని చెయ్యి కడుక్కుంటూ ''ఇంతకీ ఆయన సంగతేందంట. వొస్తే వొచ్చేడు కూడు తిని పడుకోమని చెప్పు'' అంటూ బయటకొచ్చాడు.

''ఎన్నిసార్లు పిల్చినా ఊ... ఆ... అంటున్నాడు గానీ లేవకనే పోయినే'' అంటూ కోపంగా మంచం దగ్గర కొచ్చి, ''ఇదుగో నిన్నే! మేమీడా...కుక్క చావు చస్తున్నాము. నువ్వొచ్చి మంచం కరుసుకోని పడు కుంటివి. కూలోళ్ళొస్తన్నారు లేసి కూడు దింటే మా పనికి మేము పోతాము. ముసిలోడు ఇంటికొస్తే పస్తులు బెట్టారన్న అపవాదు మా కెందుకు ఇప్పుడు మేము అనబగిచ్చే దరిద్రం చాలు'' అంటూ సుబ్బరా మయ్యను లేపింది.

అయినా ఆయనలో చలనం లేదు. ''యాణ్ణో చావండి. నా తప్పులేకుండా నేను లేపేను''. అంటూ ఇంట్లోకి వెళ్ళి కేరేజిలో అన్నం పెట్ట సాగింది. కోటయ్య సుబ్బరామయ్య వైపు నిరసనగా చూస్తూ, బయట అరుగుమీద కూర్చోని ఉన్న కూలివాళ్ళు దగ్గ రికి వొచ్చి.

''అందరూ వొచ్చేరంటే ఎంకి''? అడిగాడు.

''ఆ! వొచ్చేరు కోటయ్యన్నా, మీదే ఇంకా తెమ ల్లేదు లాగుందే!'' వెంకాయమ్మ అడిగింది.

''యాడే మంచీనీళ్ళది పెద్ద కొలువైపోయింది. కానిచ్చి తెమలవే పైన మెయిలు లేస్తుంది. నాలుగు చినుకులు పడియ్యాంటే అది కూడా చేతికి దొరకదు''

అంటూ తొందర జెయ్యడంతో కేరేజీ తీసుకోని ఆదెమ్మ బైటకి వొచ్చి, తలుపు దగ్గరగా లాగి, గడేసి ''ఇదుగో నిన్నే నట్టింటో కూడూ, కూరా, మజ్జిగా పెట్టుండయ్యి లేసి పెట్టుకోని తిను మేం పొలం బొతుండాము'' అంటూ బయటికి వొచ్చింది. కదలకుండా మెదలకుండా ఊ..... అని ఒక మూలుగు మూలిగేడు సుబ్బరామయ్య.

''ఏందప్పా రామన్న వొచ్చినట్టు ఉండాడే'' గుంపులో ముందు నడుస్తూ ఆదెమ్మను అడిగింది వెంకాయమ్మ.

''ఏందోనమ్మా ఇంకా ఆర్నెల్లు కాలా వొచ్చేడు. వొచ్చినోడు ఇదుగో ఇదీ సంగతంటే తెలుస్తుంది గానీ మంచం కరుసుకోని పడుకుంటే ఎవురికి తెలుస్తుంది. అయినా ఆ తల్లి దగ్గర ఇన్ని రోజులుండడమే గగనంలే. మణిసికి మహాటెక్కు, ఎప్పుడూ మొకాన పేలాలేగుతుంటయ్యి. ఆగభోగాలు అంకమ్మవి. పొలికేకలు పోలేరమ్మవని మళ్ళీ మా యెదాన యేసింది.'' తోడికోడలు నుద్దేశించి చెప్పింది ఆదెమ్మ.

నువ్వు కోతలు రెండ్రోజులు బట్టింది. అప్పటి దాకా సుబ్బరామయ్య కూడూ నీళ్ళూ లేకుండా పడున్నా పూటపూటా లేపటం, విసుక్కోవటమే గానీ, ఆయన్ను ఎవరూ గట్టిగా పట్టించుకోలేదు. కోతలు అయిపోయి కాస్త ఊపిరి తీసుకున్న తరువాత సుబ్బరామయ్య సంగతికి వొచ్చారు. ఇరుగుపొరుగు అందరూ వొచ్చి నచ్చ జెప్పాలని చూసేరు. అయినా సుబ్బరామయ్య అట్నే పడుకున్నాడు.

''ఇంక లాభం లేదు గానీ, ఆ పెద్దన్నను పిల్చిరా! ఇంట్లో వాళ్ళు చెపితే ఎట్టెక్కుద్ది. ఈదిలో వాళ్ళు జెబితే గద బాగా రుసిగా ఉండేది'' ఆదెమ్మ కోటయ్యను పురమాయించింది.

కోటయ్య పోయి మిద్దింటి పెద్దన్నను పిల్చుకోని వొచ్చాడు.

''ఇదుగో పెద్దన్నొచ్చాడులే'' అంటూ తట్టి పిల్చాడు మీదకు వొంగిన కోటయ్య.

ఆ.... అన్నాడే గానీ మళ్ళీ సమాధానం లేదు.

''ఇదుగో రామయ్య ఏందిదే! ఎన్ని రోజులిట్ట ఉగ్గబట్టుకోని ఉంటావు. లే ముందు లేసి ఎంగిలి పడు. ఏదన్నా ఉంటే తరువాత మాట్టాడుకుందాంలే!'' అంటూ అరిశాడు.

అయినా చాలా సేపు అంకేసుకోని పడుకున్నాడు. చివరికి ఆయన కోసమే లేవక తప్పింది గాదు.

లేసి మొకం కడుక్కోని రెండు ముద్దలు తిన్నానంటే తిన్నానని వొచ్చి మంచం మీద్ద కూర్చున్నాడు.

అప్పటి దాకా కూర్చొని సుబ్బరామయ్యనే గమనిస్తున్న పెద్దన్న అప్పుడు నోరు తెరిశాడు. ''ఏం జరిగిందే! వొస్తివి! రెండ్రోజులుండి పోవడమా లేదా! ఇంకేమన్నా ఉందా! ఉంటే అట్టగాదు ఇట్టని చెప్పాల. ఎంతో మందికి ఎన్నో రకాల చెప్పినోడివి నీ గ్గూడా చెప్పాలంటే''! పెద్దన్న నిలదీసినట్టు అడిగాడు.

కళ్ళల్లో సన్నటి నీటిపొర పొడసూపింది. ఏమేమి ఆలోచనలు తలపు కొచ్చాయో శూన్యంలోకి చూస్తూనే తలాడించాడు కానీ మాట్లాడలేదు. కదలకుండా అలాగే కూర్చున్నాడు.

ఎన్ని రకాలుగా కదిలించినా మాట్టాడక పోవడంతో ''సర్లే రేపు మాట్టాడదాములే పడుకో'' అనడంతో వెంటనే పడుకున్నాడు.

పెద్దన్న వెళ్ళిపోయాడు.

బొటుకర్ర టకటక లాడించుకుంటా బజారుకి పోతూ, ఇంటి ముందు ఆగి, కర్రమీద చెయ్యి చేతి మీద గడ్డం ఆనించి చేతివేళ్ళు, తలకాయ వొణుకుతుండగా ''ఏందే ఇయ్యాలన్నా తిన్నాడా లేదా'' అడిగాడు కోట్లింగం.

''ఇప్పుడే పెద్దన్నొస్తే లేచి నాలుగు మెతుకులు గతికాళ్ళే'' కోటయ్య నిష్ఠూరంగా సమాధానం చెప్పాడు.

నాలుగడుగులేసి పంచలో కొచ్చి, ''ఎట్నోయ్ ఇట్టయితే'' తన ఈడువాడే కావడంతో చనువు తీసుకొని మాట్లాడ బోయాడు కోట్లింగం.

మాటా పలుకూ లేకుండా మంచానికి అడ్డంగా అలాగే పడుకునే ఉన్నాడు.

''ఇదుగో రామయ్యా ఏందహే! ఆ పడుకోవడము. ఇయ్యాల డ్రామా యేస్తున్నారు చూద్దాంరా'' అంటూ తట్టేడు.

అయినా బదులు పలకలేదు.

''ఇంత మొండి మణిసిని నేనెక్కడా చూళ్ళేదు.

ఇద్దరూ గతాన్ని నెమరేసుకుంటూ వర్తమానాన్ని తీవ్రంగా నిరసిస్తూ లక్ష్మయ్య గాని అరుగుల దగ్గరకు నిదానంగా నడుచుకుంటూ వచ్చారు. అరుగు నిండా జనం కూర్చొని ఉండడంతో పక్కగా నిలబడ్డారు ఇద్దరూ. అప్పుడే నాటకానికి తెర తీశారు. స్టేజీ మీదకు పెద్ద గుంపొచ్చింది ఎగురుకుంటూ. కోట్లింగం డ్రామాలో లీనమయ్యాడు.

నేపోతున్నా. ఎవురితోటీ మాట్లాడకుండా అట్నే పడకో!'' అంటూ బజార్లోకి నడిచాడు కోట్లింగం.

తన ఆలోచనల్లో కళ్ళు మూసుకుని ఉన్న సుబ్బరామయ్య బోటు కర్ర శబ్దం దూరం అవుతుండడంతో, హఠాత్తుగా ఏదో గుర్తు కొచ్చినట్టు తటాలున లేసి ''ఇదుగో కోట్లింగం వొస్తున్నా ఉండవే'' అంటూ పై కండువా భుజానేసుకుని బజార్లోకి వచ్చాడు.

వొణుకుతున్న చేతిని చూస్తూ ''ఏందే ముసునూరు సమురు పూస్తున్నా ఇంకావొణుకు ఎక్కువైనట్టుందే'' అన్నాడు పరామర్శగా.

''ఆ.... ఇంక ఇది పెరిగేదే గానీ తగ్గేది కాదులే'' ఆశ్చర్యంగా ఆయన వంక జూస్తా ''ఏందే ఉండట్టుండి లేశావు'' అన్నాడు.

''ఇంతకీ ఏంద్రామా యాస్తున్నారంటనే కుర్రోళ్లు'' అడిగాడు సుబ్బరామయ్య.

''ఏందోనయ్యా ఖైదీరుద్రయ్యో, రౌడీ రుద్రయ్యో చెప్పేరు. ఏదైతే ఏమిలే ఏదైనా ఒకటే గదా! ఆ సినిమాల్లో గోలే ఈ డ్రామాల్లో గూడా ఉండేది.''

''చిలకలూరి పేట డేన్సులు నయ్యం కదా ఈ డ్రామాల కన్న! ప్రతోడూ ఆడోళ్ళు పక్కనే ఎగరాలనే వాడే.''

''అసలు నాటకాలు ఎప్పుడో పోయినియ్యిలేవే! హరిశ్చంద్ర, చింతామణి, రామాంజనేయ యుద్ధం ఎంతెంత దూరం పోయి చూసే వోళ్ళుమో కదా! బ్రహ్మంగారి నాటకం ఏస్తే నేర్చుకునేటప్పట్నుండి అయిపోయిందాకా ఎంత నిష్ఠతో ఉండేవాళ్ళు. సాంఘిక నాటకాలు గూడా ఎంత బాగేసే వాళ్ళు కుర్రకారు. ఇప్పుడేసేయి నాటకాలా అసలు! ఏదో గతిలేక మాతంగి అన్నట్టుపోవడమేగానీ'' అంటూ కోట్లింగం నాటకానికి పోతూ గూడా అసహ్యం వ్యక్తం చేశాడు.

''ఆడ ఒంగోల్లో ఉండప్పుడు గుమ్మళం పాడు తిరణాల కెల్లా. ఆ చుట్టు పక్కలా ఆ తిరణాలంటే పేరు గదా! ఆ తిరణాల్లో గూడా మామూలుగా డాన్సు పార్టీలు పెట్టేరు. అర్ధ రేత్తిరికాడ ఆడోళ్ళందర్నీ ఇళ్ళకి పొమ్మని చెప్పి, వొంటిమీద నూలుపోగు లేకుండా ఎగిరిచ్చేరు. చూసే వాళ్ళకే సిగ్గు బోయింది. ఇంక అదే ఆఖరు. తిరణాళ్ళకి పోతేవొట్టు''.

ఇద్దరూ గతాన్ని నెమరేసుకుంటూ వర్తమానాన్ని తీవ్రంగా నిరసిస్తూ లక్ష్మయ్య గాని అరుగుల దగ్గరకు నిదానంగా నడుచుకుంటూ వచ్చారు. అరుగు నిండా జనం కూర్చొని ఉండడంతో పక్కగా నిలబడ్డారు ఇద్దరూ. అప్పుడే నాటకానికి తెర తీశారు. స్టేజీ మీదకు పెద్ద గుంపొచ్చింది ఎగురుకుంటూ. కోట్లింగం డ్రామాలో లీనమయ్యాడు.

సుబ్బరామయ్య మనస్సులో అల్లకల్లోలంగా ఉంది. అడుగుదామా వొద్దా అడుగుదామా వొద్దా తనలో తానే కొట్టుమిట్టాడుతూ ఉన్నాడు. ఎట్టయితే అట్టయింది అడిగేద్దాంలే అనుకోని, నెమ్మదిగా ''కోట్లింగం మామా'' అన్నాడు.

ఆయనకు ఆమాట వినపడలేదు.

మళ్ళీ కొంచెం పెద్దగా ''కోట్లింగం మామా'' అన్నాడు.

కోట్లింగం సుబ్బరామయ్య వంక చూశాడు.

''పోయిన సారి వొచ్చినప్పుడు ఆ జామాయిలో తోటలకాడ కాపలా ఉంటన్నాడే నర్సయ్య. మోకాళ్ళ నొప్పుల తోటి ఇంక నేను తిరగలేను మానుకుంటాను అన్నాడంటివే! పోతన్నాడా...? మానుకున్నా డా...?'' సతమతమయ్యాడు ఆ నాలుగు మాటలు అడగడానికి.

''ఇప్పుడెందుకే ఆ సంగతి?'' స్టేజీ వైపు చూస్తూ అన్నాడు కోట్లింగం.

''పనుందిలే చెప్పవే'' సుబ్బరామయ్య మొహమాటంగా అడిగాడు.

''మొన్ననే మానుకొన్నాడు అయినా ఆ సంగతి నీకెందుకు నువ్వేమన్నా కాస్తావా ఏంది?'' అనుమానంగా అడిగాడు.

''ఎవురికి గొప్పే మనమూ! అంగటి వీధిలో అబ్బా అంటే ఎవురికి బుట్టేవురా కొడకా అన్నట్టుంది నా బతుకు. సరేలే ఇంకెవురూ కుదర్లేదుగా'' అనుమానంగా మళ్ళీ అడిగాడు.

''ఆ ఎవరూ కుదర్లేదు. గొడ్లు తోటల్ని పాడు జేస్తున్నయ్యి అనుకుంటుండారు. అయినా నీకా పెనెందుకు లేవే'' అంటూ అరుగు మీద ఎవరో లేవడంతో ఆ ఖాళీలోకి వెళ్ళి కూర్చున్నాడు కోట్లింగం.

''సరే నువ్వు కూర్చోనుండు అటు పోయి వొస్తా'' అంటూ బరబరా ముందుకు వెళ్ళాడు.

''కాపలా మాట్లాడుకోవడానికి ఎల్తన్నావా ఏందీ!'' అన్నాడు కోట్లింగం?

దూరంగా పోతున్న సుబ్బరామయ్యకు ఆ మాట

వినపళ్ళేదు.

***

''ముసిలోడి వాలకం జూస్తే ఈణ్ణే ఉండేటట్టుందే'' కోటయ్యమంచానికి ఎదురుగా కూర్చుంటూ అడిగింది ఆదెమ్మ.

''ఆ! ఇక్కడ మనమైతే ఏ ఆట్లైనా సాగుద్దని, అక్కడామె ఉజ్జోగస్తురాలయ్యా. కూచ్చోమంటే కూచ్చోవాల నుంచోమంటే నుంచోవాల. ఏదో అనుంటది. ఈయన నా మంచితనం, నా గొప్పతనం అని తెగ నీలుగుతాడుగా! అయ్యన్నీ ఆమె దగ్గర పనికిరావుగా అందుకే ఈణ్ణే నిలబడి పోయాడు.

చాకలి తులశమ్మ ఉతికిన గుడ్డల మూట ఎత్తుకోని రావడం జూసి మాట్లాడటం ఆపి గమ్మున కూర్చుంది ఆదెమ్మ.

''ఏందమ్మా మొగుడు పెళ్ళాలు తీరిగ్గా ఎదురెదురుగా కూర్చొన్నారు'' గుడ్డల మూట మంచమ్మీద వేస్తూ అడిగింది తులశమ్మ.

''ఏముందే మాకన్నా నీదే ఉత్తమంగా ఉందే! పొలమ్మీద రాబడేమో ఏటికేడాదీ తగ్గిపోతుండే! ఎంతదూరం బారజూసినా బాకీలే కనబడుతుండే! బతుకెట్టా తెల్లారాలో అర్థం కాకుండా ఉంది! తలరాతల గురించి ఆలోచిస్తున్నాము'' ఆదెమ్మ అంది.

''ఈడ కాపులెట్టుండారో ఆడసాకిరేవులూ అట్నే ఉండయ్యి. ఈడ పండితే గదా అందరూ సల్లంగుండేది. చుట్టుపక్కల వాళ్ళ బట్టలు వేరు వేరుగా మడతేసి పక్కన పెడుతూ, అందుకే అందరూ సాకిరేవులు ముగిచ్చుకోని హైద్రాబాద్ పోతుండారు. నాగ్గూడా నడుముల నొప్పి ఏర్పాటయ్యింది. డాక్టరు నన్ను ఇంకీపని మానుకో మన్నాడు'' అంటూ పక్కింటి వాళ్ళ గుడ్డలు వాళ్ళింట్లో ఏసొచ్చింది.

''మానుకోవే ఆ ఖర్చు గూడా తగ్గుద్ది. ఆ నాలుగు ఎట్నో కట్టా పిండుకుంటాము'' అంటూ ఆదెమ్మ తులశమ్మ వైపు చూసింది.

''అట్నే చెయ్యండమ్మా!'' అంటూ మిగిలిన బట్టలు మూట కట్టుకొని వెళ్ళిపోయింది.

తులశమ్మ దూరంగా పోయిందాకా చూసి ''ఇన్ని రోజులైందే ముసిలోడు వొచ్చాడా! లేడా! అని కూడా కనుక్కున్నాడేమో చూడు ఎవురి కెవురు? అబ్బలెవురు? కొడుకు లెవరు'' అన్నాడు కోటయ్య.

''ఆయన ఆఫీసులోనే మనూరి సుబ్బారావు పని జేస్తున్నాడుగా. కనుక్కోకుండానే ఉండాడా'' గుర్తు చేసింది ఆదెమ్మ.

''వాడు ఎట్టాంటి మాదర్చేదే మరి! ఇద్దరూ ఉజ్జోగాలు జేసుకుంటున్నా ఈడ పండిన ముప్పయ్యారూ వాడికి సంచులు సంచులు మోశామా! ఏనాడన్నా మన పిల్లలకి ఒక చొక్కా గుడ్డ తెచ్చాడా! ఎప్పుడన్నా ఇంటి కొచ్చినప్పుడు మన పిల్లల్ని దగ్గరికి తీసి ఏం చదువుతుండారని అడిగిన పాపాన పోయాడా! వాళ్ళని ఏం చదివియ్యాల, ఏం జెయ్యాలో మనకి తెలవక పోయినా ఏనాడన్నా మనతో ఏమన్నా చెప్పాడా!''

''అంతెందుకే పంపకాల్నాడే తెలవలా వాడి బుద్ధంతా మనం కష్టపడి చెమటోడిస్తే గదా ఇయ్యాల ఇంతోణ్ణి అయ్యింది. ఆ శారెడు నేలా మళ్లీ భాగాలేమి ఏస్తాలే నువ్వే తీసుకో అంటాళ్ళే అనుకున్నా. పూచిక పుల్లతో సహా పంచుకుని పోయినే. నీళ్ళు నీళ్ళు వొంకలు పారతయ్యి గానీ, మిట్టలెక్కి పారతయ్యా! అట్టాంటోళ్ళు ఈయన్ని కూచ్చోబెట్టి అన్నీ సైత్రంగా అమర్చి పెట్టబోయారా! మరేనూ'' అంటూ కడుపులో దాచుకున్న బాధనంతా బయట బెట్టేడు కోటయ్య.

''ఆ మహతల్లి ఎప్పుడెప్పుడు వొదిలిచ్చుకుందామని చూస్తూ ఉంటంది. ఆ రోజైనా నలుగురి మెప్పు కోసం ఆర్నెల్లు మేము ఉంచుకుంటాం అన్నారు గానీ వాళ్ళకి కడుపులో ఉండి కాదు. ఈయన మాటపడే రకం గాకపోయే ఆ యమ్మ పొడిసే సూటిపోటి మాటలకి తట్టుకోలేక తోక బీకుంటాడు. నేననుకున్నాలే ఆమె చేతికింద ఎన్నేళ్ళో ఉండడని, అట్నే జరిగింది'' ఆదెమ్మ చెప్పింది.

''ఆ మర్చిపోయాను. మొన్నేందో గరువుకిపోయి జామాయిల్ చెట్లన్నీ చూసి వొస్తున్నాడంట సుబ్బరాయుడు మామ అడిగేడు నన్ను. ఏందో ఏర్పాటు. మనమే మూడు మూసి ఆరు అతుకుతుండాము. మన వొంతులేనప్పుడు గూడా మన మీద పడితే మనమెక్కడ తెచ్చి పోషిస్తాము. మన పిల్లల్ని చదివిచ్చుకోడానికే అతాలు అనిగిపోతుండయ్యి.''

రోజూ ఇదొక ఏశమైపోతే చూసే వాళ్ళకి ఎంత నామర్దాగా ఉంటదని గూడా లేకుండా అంకేసుకోని కూచ్చుంటివి. నువ్వు జేసే పనులు నీగ్గా బట్టి సరిపోతన్నయ్యి గానీ....'' ఇన్ని రోజులూ లోపల దాచుకున్న అక్కసునంతా వెళ్ళగక్కింది ఆదెమ్మ.

''ఈయనొచ్చి మనమీద బడితే మన మేడ దెచ్చి పెట్టాల'' తన అనుమానం వ్యక్తం చేసింది ఆదెమ్మ.

''అది నిజమే!'' ఆకాశం వంక అలాగే చూడసాగేడు కోటయ్య.

''ఏడీ ఇంత పొద్దు బోయినా అంతేలేడు దొర. యాడ పెత్తనాలకి పోయాడో'' అంటూ లేచి ఇంట్లోకి పోయింది ఆదెమ్మ. బజారు నుండి వొస్తున్న సుబ్బరామయ్య వీళ్ళ మాటలు విని బయట అరుగు దగ్గరే ఆగిపోయి వాళ్ళు మాటలు ఆగిపోయాక అప్పుడు ఇంట్లోకి వొచ్చి, చొక్కా విప్పదీసి దండెమ్మీద వేసి కూర్చున్నాడు. ఆయన్ని చూసి ఆదెమ్మ నీళ్ళు తోడడంతో బైటకొచ్చి గుంజకు కట్టిన గోచిపోత పెట్టుకుని స్నానానికి వెళ్ళాడు.

ఇంట్లో పిల్లలు ఇంగ్లీషులో పాఠాలు చదువతున్నారు. కోటయ్య మంచమ్మీద పడుకునే ఉన్నాడు.

స్నానం ముగించి వొళ్ళు తుడుచుకుని, గోచిపోత పిండి గుంజుకు కట్టేసి పంచె కట్టుకుంటున్నాడు.

కోటయ్యకు నీళ్ళు తోడి ఇంట్లోకి పోయి పళ్ళెంలో అన్నం బెట్టిన ఆదెమ్మ మామ కోసం చూసింది.

సుబ్బరామయ్య అన్నానికి పోకుండా నేరుగా వొచ్చి మంచమ్మీద పడుకునే శూన్యంలోకి చూడసాగేడు.

ఏందా ఇంకా మణిసి రాలేదని బైటికొచ్చిన ఆదెమ్మకు మంచమ్మీద పడుకున్న మామ కనిపించాడు. దాంతో ఆమెకు చిర్రెత్తు కొచ్చింది.

''ఏందిదీ? నీ కేమన్నా లాకీగా ఉందా! పూట పూటా ఎవుడు సాగదీస్తాడు నిన్ను. మా కింక ఏరే పనే లేదనుకున్నావా! పోనియ్యిలే అని చూస్తుంటే మాలావు యిత్తణ్ణం నూకుతుండావు. అంత ఇష్టం లేనోడివి రాకుండానే ఉండాలి. వొచ్చేవు గదా! మాకుండ దాంటోనే ఒక ముద్ద యేస్తున్నాము. తిని కూర్చో మేమేమన్నా కాదన్నామా? ఇంతకంటే పంచ భక్ష పరమాణాలు పెట్టడం మాత్రం మా వల్లగాదు.

రోజూ ఇదొక ఏశమైపోతే చూసే వాళ్ళకి ఎంత నామర్దాగా ఉంటదని గూడా లేకుండా అంకేసుకోని కూచ్చుంటివి. నువ్వు జేసే పనులు నీగ్గా బట్టి సరిపోతన్నయ్యి గానీ....'' ఇన్ని రోజులూ లోపల దాచుకున్న అక్కసునంతా వెళ్ళగక్కింది ఆదెమ్మ.

చదువాపేసి పిల్లలు అమ్మవైపూ, తాతవైపూ గుడ్లప్పగించి చూడసాగేరు.

సుబ్బరామయ్య కోడలు ఇంతిదిగా మాట్లాడటం ఎప్పుడూ చూళ్ళేదు ఆమె మాటలకు దిమ్మెర పోయిన ఆయన తమాయించుకోని, ''నువ్వు ఎంత సింగాళిచ్చుకున్నా నాకు పోయేదేం లేదులేమ్మాయ్. ఈతకు మించిన లోతు గోచికి మించిన దరిద్రం లేదు ''నిమ్మళంగా అంటూ...

''నా యేశాలు ఎవురికి తెలియనియ్యి గానీ, ఇద్దరు కొడుకులుండీ చేతగాని యెదవనైపోయాను. పోతే పోయేను పోయినందుకు నేనేమీ బాదపడటం లేదు. వొచ్చినప్పట్నుండీ చూస్తానే ఉన్నా. సూటిపోటి మాటలంటానే ఉండావు. పడ్డోడెప్పుడూ చెడ్డోడు కాడు. మీరు మాలోకి వొచ్చే వోళ్ళే గానీ మేం మీ వొయిసుకు వొచ్చేది లేదు.''

''ఎదవది ఇంత ముద్ద కోసమేగా ఇన్ని పాట్లు. ఎన్ని మాటలైనా అనిపిచ్చేది ఇదే కదా! ఈ కట్టెకి ఆ మాత్రం సంపాయిచ్చుకోలేనా? పడ్డంత కాలం పడ్డాను. కట్టెల్లోకి పోయిందాకా పడాలని నొసటన రాసి పెట్టుంటే ఎవురు మాత్రం తప్పిస్తారు. పెద్దోళ్ళు బిడ్డల క్షేమం కోరుకుంటే, బిడ్డలు వాళ్ళు చావుల్ని కోరుకుంటున్నారు. కానియ్యండి జరగాల్సింది జరగక మానదు కదా! అనుకున్న పని చెయ్యడానికి ఆనాడూ యెనకాళ్ళేదు. ఈనాడూ సిగ్గుపడేది లేదు. ఆర్చే వాళ్ళు తీర్చేవాళ్ళు లేరనుకుంటాను. ఇంతకాడికి అయ్యింది. ఇంక మీతో మాటలు పడ్డం నావల్ల కాదు. ఇట్టాంటి రోజు ఎప్పుడో ఒకప్పుడు వొచ్చుద్దని నాకు ఎప్పుడో తెలుసు. అందుకే నా ఏర్పాట్లో నేనుండాను. ఊరేం గొడ్డు బోలేదు. నాకు తగపని నేను జేస్తా. ఇంత ముద్దకి సంపాయిచ్చుకోలేనా! ఆ వొచ్చిన నాలుగు డబ్బులూ మీ కొకానె యేస్తా. ఏస్తే ఒక ముద్దెయ్యండి. అదీ కాదంటారా! ఈ పంచలోనే ఒక మూల్నా నా గిద్ద నేనే ఉడకేసుకోని తాగుతాను'' అంటూ ఇంక చెప్పడానికి ఏమీ లేదన్నట్టుగా అటు పక్కకు తిరిగి పడుకున్నాడు.

కోటయ్య స్నానం ముగించి పంచె గట్టుకోని ఏమీ మాట్లాడుకుండా ఇంట్లోకి పోయాడు.

ఆదెమ్మ అన్నం పళ్ళేన్ని విసురుగా కోటయ్య ముందుకి నెట్టింది. ఇద్దరూ ఒకరినొకరు చూసుకున్నారు. కోటయ్య మౌనంగా అన్నం తినసాగేడు.

★